ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 354 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 1 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు



### గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
### సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం):** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు ..మిగతా 2లో



# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?

### హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం
### పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
### విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
### బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం):** భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ..మిగతా 2లో

# భక్తిప్రపత్తులతో రంజాన్ వేడుకలు



**వరంగల్, మార్చి 31 (ప్రభాత ఉదయం):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదులను ప్రార్థనల కోసం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల్లో గల ఈద్గాల వద్ద ప్రార్థనల కోసం చేసిన ఏర్పాట్లను పోలీసులు, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు. ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని నాయకులు, అధికారులు కోరారు. అలాగే ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో వరంగల్ ఈద్గాలు మసీదులో రంజాన్ సందడి నెలకొంది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లోనూ మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి.



# ముస్లింలకు కేసీఆర్ రంజాన్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం):** బీఆర్ఎస్ అధినేత కేసీఆం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గంగాజమున తెహజీబ్‌కు తెలంగాణ నిలయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి చేశామని తెలిపారు. మత సామరస్యం, లౌకికవాద పాలనతోనే శాంతిభద్రతలు నెలకొంటాయని చెప్పారు. అభివృద్ధికి సామాజిక ప్రశాంతత కీలకమని వెల్లడించారు. బీఆర్ఎస్ విధానాలను కొనసాగిస్తే మరింత ప్రగతి సాధ్యమని తెలిపారు.

# దైవదర్శనానికి వచ్చిన మహిళపై దారుణం

### బంధువుపై దాడి..మహిళపై సామూహిక అత్యాచారం



**నాగర్‌కర్నూల్, మార్చి 31 (ప్రభాత ఉదయం):** నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవలయ సమీపంలో దారుణం జరిగింది. దైవదర్శనానికి వచ్చిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. గత శనివారం ఓ కుటుంబం ఊరుకొండ ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చింది. కుటుంబసభ్యులంతా స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇంతలోనే ఆ కుటుంబంలోని ఓ మహిళ బహిర్భూమికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో బంధువును వెంట పెట్టుకుని మహిళ బహిర్భూమికి వెళ్లింది. కానీ ఆ కుటుంబం వచ్చినప్పటి నుంచి ఆ ఊరలోని కొందరు వ్యక్తులు మహిళపై కన్నేశారు. అవకాశం కోసం ఎదురు చూశారు. మహిళ బహిర్భూమికి వెళ్తున్న విషయాన్ని గమనించిన సదరు వ్యక్తులు... ఆమె వెంటే వెళ్లారు. ఆపై మహిళతో పాటు వచ్చిన బంధువుపై దాడి చేసి.. మహిళను పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లారు. ఆమెపై ఎనిమిది మంది యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. మహిళ ఎంత ..మిగతా 2లో

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

### నాయకత్వ మార్పు తప్పదు
### ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే
### మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్ రౌత్



**ముంబై, మార్చి 31 (ప్రభాత ఉదయం):** జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ..మిగతా 2లో

# మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్

### జోక్ కాదు..నిజమే చెబుతున్నాను
### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్య



**వాషంగ్టన్, మార్చి 31 (ప్రభాత ఉదయం):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నారు. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటు-న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి ..మిగతా 2లో



# మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్

మొదటి పేజీ తరువాయి...

కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్ పేర్కొన్నారు.నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు-రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు-వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు-) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.



# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి...

అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?

మొదటి పేజీ తరువాయి...

ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములును అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

మొదటి పేజీ తరువాయి...

తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉ ంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బిజెపితో సంజయ్ రౌత్‌కు ముందునుంచి పొసగడం లేదు. ఇదికూఆ గమనించాల్సి ఉంది.





జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

# సీసీ రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు

**నాసిరకంగా నిర్మాణాలు..?.. కాంక్రీటు పనుల్లో ఇష్టారాజ్యం**

**క్యూరింగ్‌లోనూ నిర్లక్ష్యమే**

**డ్రైన్స్ కట్టకుండా నేరుగా సిమెంటు రోడ్ల నిర్మాణం**

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి31( ప్రభాత ఉదయం)పిల్లి గుడ్డిదైతే ఎలుక వెక్కిరించిందంట.. అలా ఉంది జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం అంటూ విమర్శలు వస్తున్నాయి. ఏదైనా నిర్మాణం చేపడితే పది కాలాల పాటు ఉ ండేలా నాణ్యతగా చేస్తారు. మరి నిత్యం వందలాది వాహనాలు తిరిగే రహదారి నిర్మాణం అయితే మరింత నాణ్యతగా చేపట్టాలి. ఇలా జరగాలంటే అధికార పార్టీ వత్తిళ్లు, కాంట్రాక్టర్ ప్రలోభాలకు లొంగకుండా అధికారులు విధులు నిక్కచ్చిగా నిర్వహించాల్సి ఉంది. అలా కాదంటే నాణ్యత లోపిస్తుంది. ఇప్పుడు జిల్లాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత నవ్వుతోందంటూ ఆరోపణలు ఉన్నాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గద్వాల జిల్లాలో ఇటీవల మంజూరైన అంతర్గత రహదారుల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలిస్తూ ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్చి 31 లోగా పనులు పూర్తి చేసి రికార్డు పొందుపరిచి, ఆన్లైన్ లో నిక్షిప్తం చేస్తే బిల్లులు త్వరగా వచ్చే అవకాశముండటంతో కాంట్రాక్టులు ఇష్టానుసారంగా సిసిరోడ్లు నిర్మించారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్లులు త్వరగా పొందేందుకు గాను నాణ్యతను గాలికొదిలి ఆఘమేఘాలపై పనులు చేస్తున్నారు. సాధారణంగా అంతర్గత రహదారులు నిర్మాణం ప్రాధాన్యతానుసారం నిర్మించాలి. అంటే నివాస గృహాలు మధ్యలో, జన సంచారం అధికంగా తిరిగే మట్టి రోడ్ల తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ తర్వాతనే ఇతర రహదారులపై దృష్టి సారించాల్సిన ఉంటుంది. ప్రస్తుతం కొందరు అధికార పార్టీ నాయకులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు పొందిన కొందరు నాయకులు వారి ఇష్టానుసారంగా స్మశానవాటిక, డంపింగ్ యార్డుల పేరుతో తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే మార్గాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ప్రజలు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొందరు గుత్తేదారులు నిబంధనలను ఉ ల్లంఘిస్తూ పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ లను వారి కాంట్రాక్టు పనులకు ఉపయోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులకు సహకరిస్తుండడంతోనే నాసిరకంగా జరుగుతున్న పనులకు సహకరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ఇష్టానుసారంగా నిర్మాణాలు..**

పనులు పొందిన గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారంగా సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలుస్తుంది. "నాణ్యతతో తమకు పనిలేదు.. రోడ్డు వేశామా.. కమిషన్ ఇచ్చామా.. బిల్లు పొందామా.. " అన్నట్టు కొందరు గుత్తేదారుల వ్యవహార శైలి వుంది. నిర్మాణంలో నాసిరకమైన ఇసుక వాడటంతో పాటు.. ఇసుక శాతం కంటే కంకర పొడి (డస్ట్) ఎక్కువగా వాడటం, తక్కువ గ్రేడ్ సిమెంట్ వినియోగిస్తూ నాణ్యత విస్మరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా కొందరు గుత్తేదారులు నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. పది రోజుల పాటు వాటర్ క్యూరింగ్ చేయాల్సి వుండగా ఎక్కడా ఇటువంటి జరగడం లేదు. నాసిరకం పనులు చేయడం వల్ల మూన్నాళ్లకే పగుళ్లు ఏర్పడటం, డస్ట్ వినియోగం మూలంగా రోడ్డు నాణ్యత దెబ్బతిని కొంతకాలానికే కంకర తేలిపోవడం జరుగుతుంది.

**పర్సంటేజ్ లెక్కల్లో అధికారులు..!?**

రోడ్డు నిర్మాణం చేపట్టాలి అంటే ముందుగా సంబంధించిన గ్రామ పంచాయతీ తీర్మానం, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ఆ ప్రదేశాన్ని పరిశీలించి జియో కాప్చర్ చేయడం, పనులకు సంబంధించి ఎస్టిమేట్ వేయడం, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు ముగ్గురితో వర్కు చేయించి మాస్టర్ వేయడం ఇవన్నీ చేసిన అనంతరం ఏఈ అనుమతితో పనులు ప్రారంభమవుతాయి. పనులు జరిగే ప్రదేశంలో ఏఈ స్థాయి అధికారి లేదా వర్క్ ఇన్ స్పెక్టర్ తప్పకుండా వుండాలి. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. కేవలం పర్సంటెజీలపైన దృష్టి సారించి నాణ్యతను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి పర్సంటెజీలు ఇస్తే ఉ న్నతాధికారులు సంతకాల పెట్టించడం, తమ బిల్లులను త్వరగా చేయడం అన్నీ వారే చూసుకుంటారని కొందరు కాంట్రాక్టర్లే బాహాటంగా చెబుతున్నారు. గుత్తేదారులు వేసిన రోడ్లను క్వాలిటీ చెకింగ్ చేయకముందే బిల్లులు మంజూరు చేస్తున్నారు.

**నాసిరకం పనులు చేస్తున్నరు: రామాంజనేయులు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు**

ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా గ్రామాలలో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదు. నాసిరకం పనులు చేస్తున్నారు. ఇప్పుడు వేస్తున్న రోడ్ల కంటే పాత రోడ్లు బాగున్నాయి. సిమెంట్ కు బదులు డస్ట్ ఎక్కువగా వాడుతున్నరు. నాసిరకం పనులతో నెల గడవకముందే సీసీ రోడ్లు ధ్వంసం అవకాశం ఉంది. అధికారుల పర్యవేక్షణ ఉ ండట్లేదు. క్యూరింగ్ ఉండడం లేదు. అధికారులు సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించిన తర్వాతనే బిల్లులు చెల్లించాలి.

**నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయిస్తున్నాం : దామోదర్ రావు, డిపీఆర్ఇ**

ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలాఖరులోగా పనులు పూర్తి చేయించేలా చర్యలు చేపట్టాం. నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారుల పనులను నిలుపుదల చేస్తున్నాం. రోడ్డు నిర్మాణాలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. నిబంధనల మేరకు బిల్లుల చేస్తున్నాం. క్యూసీ (క్వాలిటీ చెకింగ్) రిపోర్ట్ వచ్చేంత వరకు 10 శాతం బిల్లులను పెండింగ్ లో పెడుతున్నాం.

# దైవదర్శనానికి వచ్చిన మహిళపై దారుణం

మొదటి పేజీ తరువాయి...

ప్రతిఘటించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అత్యాచారం అనంతరం ఆ కామాంధులు అక్కడి నుంచి పరారయ్యారు. జరిగిన ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఆరుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు యువకులు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై పోలీసులు స్పందిస్తూ విచారణ కొనసాగుతోందని.. వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అలాగే బాధితురాలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మహిళపై అత్యాచార ఘటన గ్రామంలో సంచలనంగా మారింది.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

**5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన**

**అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్**

హైదరాబాద్, మార్చి 31 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్దిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాల యంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు


సులేమాన్ నగర్‌లో ఈదుల్ ఫితర్ ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు


ముస్లిమ్ యువత తో అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు


ముస్లిమ్ మత పెద్దతో ఆలింగనం చేసుకుంటున్న శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్


హసన్ నగర్‌లో ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు


ప్రార్థనలు చేస్తున్న శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్


రాజేంద్రనగర్ ఈద్గాలో ముస్లిం సోదరులు

బుద్వేల్, మార్చి31 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం రంజాన్ సందర్భంగా ఈదుల్ ఫితర్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. రాజేంద్రనగర్, సులేమాన్ నగర్, హసన్ నగర్, హబీబా ఈద్గా వద్ద వేలాది మంది ముస్లీం సోదరులు ప్రార్థనలలో పాల్గొన్నారు. హసన్ నగర్ ఈద్గాలో జరిగిన ఈదుల్ ఫితర్ ప్రార్థనలలో శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, మజ్లిస్ నాయకులు నవాజుద్దీన్ తో పాటు ముస్లిం మత పెద్దలు, మజ్లిస్ నాయకులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఈద్గాలో జరిగిన ప్రార్థనలలో మజ్లిస్ నాయకులు మహ్మద్ ముర్తుజా ఆలీ, మహ్మద్ ముస్తాఫా అలీ, మహ్మద్ గౌస్ అలీ, ఎం. ఎ నయీమ్ తదితరులు పాల్గొన్నారు. గోల్డెన్ హైట్స్ జన చైతన్య కాలనీ లో గల మసీదు లో ముస్లీం నాయకులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్, సర్ఫరాజ్ సిద్ధిఖీ, ముజాహిద్ సికిందర్, సయ్యద్ ఖలీలుల్లా లు పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ముస్లీం సోదరులకు శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, మోంద్ర సంగీత గౌరీశంకర్, పి.అర్చన జయప్రకాశ్ తో పాటు మజ్లిస్ నాయకులు నవాజుద్దీన్, మహ్మద్ ముర్తుజా అలీ, తాహెర్, సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్, సర్ఫరాజ్ సిద్ధిఖీ, సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్ తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

### గట్టి పోలీస్ బందోబస్తు

రంజాన్ పండుగ సందర్భంగా జరిగే ప్రార్థలను దృష్టిలో పెటుకుని రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్, మైలారిదేవుపల్లి, రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ లు నాగేశ్వర్ రావు , నరేందర్, క్యాస్ట్రోల అద్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు ప్రతి ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.


పూలే జయంతి ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, మార్చి31(ప్రభాత ఉదయం). ఏప్రిల్ 11న జరుగనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు కలసి కట్టుగా కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కోరారు. రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్, ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో సోమవారం మైలార్ దేవుపల్లిలోని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నివాసంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం అనే ఉద్దేశ్యంతో స్వాతంత్ర్యానికి ము ందునుంచే ఆ వర్గాల కోసం పనిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కార్యక్రమం లో ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కె క్రిష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్, ఆడికె అర్జున్, కరణం యాదయ్య ముదిరాజ్, కాశిగారి యాదగిరి, బంగి శ్రీను, మల్లికార్జున్ గౌడ్, కొండల్ ముదిరాజ్, ఉత్సవాల కమిటీ ఉపాధ్యక్షులు ఎన్. రాధాక్రిష్ణ, కొంపల్లి జగదీష్, వేముల రమేశ్, కె.హరికిషన్, కె.కిరణ్ చారి , మామిళ్ల మహేశ్, దయానంద్, ఆర్.ప్రశాం త్ గౌడ్, ఎం.జీ విజయ్, పుంజాల శ్రీనివాస్ గౌడ్, వర్కాల చందు, బుడిగెల బాబురావు, కాసోజు మల్లేశ్ చారి, ఎస్. వెంకటేశ్ నేత, రాధాకిషన్ నారాయణ, సురేశ్, రాజు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# ధరూర్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి31(ప్రభాత ఉదయం)ధరూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ఉదయమే కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకున్న ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇరుగుపొరుగు వారిని ముస్లింలు తమ ఇంటికి ఆహ్వానించి ప్రత్యేకంగా తయారు చేసిన సేమియా పాయసాన్ని పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రెండురోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్, మార్చి31(ప్రభాత ఉదయం) రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని ముచ్చట చెప్పింది. రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాత్రి నుంచి ఏప్రిల్ 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశం ఉందని వెల్లడించింది. భూ ఉపరితలం వేడెక్కడంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఏప్రిల్ 4న వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 2, 3 తేదీల్లో పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

# ఈనెల 14న పబ్లిక్ హాలిడే

హైదరాబాద్, మార్చి31(ప్రభాత ఉదయం) డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రదాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. కాగా అంబేద్కర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఇటీవల తీవ్ర ఘర్షణ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవు దినంగా పాటించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కాగా డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించారు. నవ భారతాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దళిత ప్రజల మనుగడ కోసం ఆయన ఏకంగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశ చరిత్రలో నూతన శకం రూపొందించారు.





# సూర్య రేఖ దినపత్రిక ఎండి ఎం ప్రేమ్ రాజ్, సుభద్ర దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు , మిత్రులు, శ్రేయోభిలాషులు

రాజేంద్రనగర్, మార్చి 22(ప్రభాత ఉదయం) సూర్య రేఖ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మెక్కొండ, సుభద్ర దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు మిత్రులు కుటుంబ సభ్యులు ఆత్మీయులు ఘనంగా నిర్వహించారు. ప్రేమ్ రాజుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో శీలం తిరుపతిరెడ్డి, సాయి రెడ్డి, రమేష్, కర్ణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# బాబు జగ్జీవన్ రామ్, అంబేడ్కర్‌ల జయంతోత్సవాలు





### హాజరు కావాలని స్వామిగౌడ్‌కు ఆహ్వానం

రాజేంద్రనగర్,మార్చి31(ప్రభాత ఉదయం) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి గొప్ప వారిని తలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు గోకరి అర్జున్ గౌడ్,ఉద్యోగ సంఘాల సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్లు అన్నారు.సోమవారం వారిని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ...మహనీయుల జయంతోత్సవాలను పురస్కరించుకొని స్వామిగౌడ్ తో పాటు పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగలారం శ్రీనివాస్,మహనీయుల జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,మాజీ అధ్యక్షులు పచ్చ శ్రీనివాస్,గోల్కొండ రాజ్ కుమార్,పంబాల రాజు,మంత్రి చంద్రశేఖర్,గడ్డం సామెల్,ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్దన్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు


### ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

హైదరాబాద్, మార్చి31(ప్రభాత ఉదయం)కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా ఎస్ వెంకటేష్

### మాజీ మంత్రి సబితా రెడ్డి చేతుల మీదుగా నియామక పద్ధతిన అందుకున్న వెంకటేష్

### రాజేంద్రనగర్ లో గులాబీ జెండా ఎగరాలి: పి కార్తీక్ రెడ్డి


మాజీ మంత్రి సబితా రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న ఎస్ వెంకటేష్


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్

రాజేంద్రనగర్,మార్చి31(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులుగా బాబుల్ రెడ్డి నగర్ చెందిన ఎస్ వెంకటేష్ నియమితులయ్యారు. సోమవారం మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి ల చేతుల మీదుగా ఎస్ వెంకటేష్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపిలు ప్రజలను మభ్యపెట్టెందుకే బీఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టాక పాలన గాడి తప్పిందని వ్యాఖ్యానించారు.క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు శ్రమించాలని వివరించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమించాలని అన్నారు.పార్టీ నాయకులను సమన్వయం చేసుకొని ప్రజల సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని,వాటిని స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ మేరకు బీఆర్ఎస్ తరఫున ప్రజల పక్షాన నిలబడాలని వారు సూచించారు.పార్టీలో కష్టపడి పనిచేసిన వారికీ తప్పకుండా గుర్తింపు లభిస్తుందని,ఈ మేరకు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు.డివిజన్ అధ్యక్షునిగా ఎస్.వెంకటేష్ ను నియమించడం సంతోషంగా ఉందని,డివిజన్ లో పార్టీ ఆయన సారథ్యంలో మరింత బలోపేతం కానుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.అనంతరం మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...తాను గతంలో కౌన్సిలర్ గా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను చేశానని గుర్తు చేశారు.నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటంలో పనిచేసినట్లు వివరించారు.బీఆర్ఎస్ పార్టీలో కష్టపడిన తనకు డివిజన్ అధ్యక్షునిగా బాధ్యతలను అప్పగించడం సంతోషంగా ఉందన్నారు.స్థానికంగా పార్టీ బలంగా ఉందని అన్నారు.కొందరు నాయకులు తమ స్వార్థం కోసం పదవులు వచ్చాక పార్టీ మారారని అన్నారు.స్వార్థపూరిత రాజకీయాల కోసం పార్టీలు మారే నాయకులు పార్టీలో ఉండకపోవడమే మంచిదని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా స్థానికంగా బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయం అనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు.స్థానికంగా ఎమ్మెల్యే అభివృద్ధిని గాలికి వదిలేసి స్వప్రయోజనాలను చూసుకుంటున్నారని అన్నారు.దీంతో నియోజకవర్గంలో అభివృద్ధి దారి తప్పిందన్నారు.తిరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాలంటే పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఆయన గుర్తు చేశారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పనిచేస్తానని అన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారినట్లు ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.పార్టీ బలోపేతానికి సమన్వయం చేసుకొని పని చేస్తామని,ఈ మేరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సహకరించాలని అన్నారు.త్వరలోనే ఉప ఎన్నిక సైతం స్థానికంగా రానుందని,బిఆర్ఎస్ గెలుపుకు అందరూ కలిసి రావాలన్నారు.దీంతోపాటు గ్రేటర్ ఎన్నికల్లోనూ,బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటేందుకు సన్నద్ధం కావాలన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇదే ఉత్సాహంతో డివిజన్లో అనుబంధ కమిటీలను సైతం పూర్తిస్థాయిలో నియమించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,నోముల రాము యాదవ్,,సూర్యం,వాసు ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,అరుణ్ ముదిరాజ్,మైసిరెడ్డి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, మార్చి 31(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మూలమల్ల లోకా రెడ్డి దాసరి మైపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.




## కొత్తకోట పట్టణ కేంద్రంలో భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ ప్రార్థనలు

### మత సామారస్యానికి ప్రతీక రంజాన్

### కాన్ఫరెన్స్ కాల్ ద్వారా నియోజకవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, మార్చి31(ప్రభాత ఉదయం) మండలంలోని ముస్లిం సోదరులు పట్టణంలోని ఈద్గా వద్దకు చేరుకొని రంజాన్ పండుగ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ నమాజ్ ప్రార్థనలు చేసి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు.ప్రార్థనల అనంతరం ఈద్గా ప్రక్కన గల స్మశాన వాటికకు వెళ్లి మృతి చెందిన కుటుంబ సభ్యులకు నివాళి అర్పించారు.తదనంతరం కుటుంబ సభ్యులతో..బంధు మిత్రులతో కలసి రంజాన్ పండుగ ప్రత్యేక వంటకం సేమియా సేవించి ఆరగించారు.ఇదిలా ఉండగా ఈద్గా వద్ద పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు కలసి రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ ఈదుల్ ఫితర్ నమాజ్ అనంతరం 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ నివాసంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వేశ్వర్ , మాజీ ఎంపిపి గుంత మౌనిక మల్లేష్ గారు,మాజీ సీడిసి చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి ,ఐటీఐ చైర్మెన్ గంగాధర్,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి డిల ప్రశాంత్,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ యాదగిరి,14వ వార్డు మాజీ కౌన్సిలర్ పద్మ అయ్యన్న, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్,మాజీ వార్డు సభ్యులు రజియోద్దీన్,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎల్ఐసి కృష్ణయ్య,వనపర్తి జిల్లా మాదిగ జేఏసి అధ్యక్షులు కిరణ్ మాదిగ, బి ఆర్ ఎస్ నాయకులు వినోద్ సాగర్,అమర్,వైఎస్ రాజశేఖర్,పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షులు తాజ్,ఖాజా ఇర్ఫాన్,ఖాజా ఫర్హాన్ తదితరులు పాల్గొని పండుగ ప్రత్యేక వంటకం సేమియాను సేవించి మత సామారస్యాన్ని చాటారు.ఈద్గా వద్ద వీరితో పాటు మాజీ కో అప్షన్ సభ్యులు అబ్దుల్ గని,వసీమ్ ఖాన్,తహేసీన్ వహీద్ అలీ,మండల ఉపాధ్యక్షులు బిస్మిల్లా ఖాన్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ, షకీల్,ఫజల్,ప్రేమదానం,తెలంగాణ సారీ సెంటర్ రషీద్, పెయింటర్ నసీర్,ఇంచార్జి లైబ్రరియన్ తాజో ద్దీన్,అఫ్రీద్,అవేజ్,అస్ల%శీ%,ఖాజా నవాజ్,ఖాజా ఉమేజ్,ఖాజా షవేజ్ తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా దేవరకద్ర నియోజకవర్గ ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలి కాన్ఫరెన్స్ ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సారి రంజాన్.. ఉగాది పండుగలు ఒకేసారి..ఒక రోజు తేడాతో రావడంతో హిందూ..ముస్లిం సోదరులు వారి పండుగలకు ఆహ్వానించి మత సామారస్యాన్ని చాటుతు సోదరభావంతో మెలగడం కన్పించింది.



రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కొత్తకోట పట్టణ కేంద్రంలో ఘనంగా రంజాన్ పర్వదినం జరుపుకున్న ముస్లిం సోదరులు

కొత్తకోట, మార్చి 31(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాంపూర్ గేట్ వద్ద జయంతి ఆగ్రో రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో కలసి పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు.



## రంజాన్ ఈద్ మతసామరస్యానికి ప్రతీక: దండు ఇస్తారి

శంషాబాద్, మార్చ్ 31( ప్రభాత ఉదయం) రంజాన్ ఈద్ మతసమారాస్యానికి ప్రతీక అని శంషాబాద్ మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి అన్నారు. రంజాన్ ను పురస్కరించుకొని సుల్తాన్పల్లి అనుబంధ గ్రామం కె.వి దొడ్డిలో నసీర్ ఏర్పాటు చేసిన విందుకో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దండు ఇస్తారు మాట్లాడుతూ తెలంగాణలో అనాదిగా హిందూ ముస్లింలు సోదర భావంతో జీవిస్తున్నారని అదే విధానాన్ని కొనసాగించాలని సూచించారు. గ్రామాలలో నేటికి కూడా ఏ ఈద్ ఉన్నా పండుగ ఉన్న అందరూ కలిసి చేసుకోవడం సంప్రదాయంగా వస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ప్రభాకర్ గౌడ్ , మల్లికార్జున్ , రాజు గౌడ్ , మైలారం రాజు , శివ గౌడ్ , చందు , కావాలి ఈశ్వర్ , మల్కరాజ్ కృష్ణ , సిద్దయ్య , దండు శివ , మహేందర్ గౌడ్ , తదిరులు పాల్గొన్నారు.

# సర్వ మతాల సారాంశం ఒక్కటే..!



ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల



ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత

## గద్వాల్‌లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

### వేలాదిగా ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు

### ప్రార్థనల అనంతరం అలైబలైలతో శుభాకాంక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి31(ప్రభాత ఉదయం)ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, బీఆర్ఎస్ నాయకులు బాసు హన్మంతు నాయుడు, నడిగడ్డహక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్, తదితరులు అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా గద్వాలలోని ధరూర్ మెట్టులోగల ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను అనేక ప్రార్థనల ద్వారా ప్రసన్నం చేసుకుంటారని చంద్ర దర్శనంతో ఈద్ జరుపుకుంటారని తెలిపారు. పవిత్ర మాసాన్ని ఆచరించి ఎందరికో దానధర్మాలు చేస్తూ ముస్లిం ధర్మం ప్రకారం నడుచుకుంటారని తెలిపారు. సర్వ మతాల సారాంశం ఒక్కటేనని ఈ పండగ తెలియజేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గద్వాల జిల్లా లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ఆ ప్రాంతంలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. చిన్నా పెద్దా అన్న తారతమ్యం లేకుండా కుటుంబ సభ్యులంతా కొత్త బట్టలు ధరించి, భక్తిభావంతో ప్రార్థనలకు చేశారు. ఈ ప్రార్థనలలో మత గురువులు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి, విశిష్టత గురించి బోధనలు నిర్వహించారు. ముస్లింల జీవితంలో రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత కలదని, ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ రంజాన్ మాసంలో ఆవిర్భవించిందన్నారు. రంజాన్ ప్రార్థనల సందర్భంగా ఈద్గా మైదానం వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గద్వాల పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.



ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న నడిగడ్డ హక్కులపోరాట సమితి నాయకులు



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

## నిప్పు రవ్వలు పడి కొబ్బరి చెట్లు దగ్ధం





గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి31(ప్రభాత ఉదయం)గద్వాల మండలంలోని సంగాల స్టేజ్ వద్ద ఉన్న వ్యవసాయ పొలంలో గల కొబ్బరి చెట్లకు ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి దగ్ధమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే...గద్వాల పట్టణానికి మాజీ కౌన్సిలర్ టి. దౌలు సంగాల స్టేజ్ వద్ద ప్రధాన రహదారి పక్కన గల వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి చెట్లతో పాటు ఇతర పంటలను సాగు చేస్తున్నాడు. సమీపంలో పొలంలో ముండ్ల పొదలకు నిప్పుపెట్టి రైతులు వెళ్లిపోవడంతో మంటలు మడికట్ల వెంబడి వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న కొబ్బరి చెట్లకు వ్యాపించి, మంటలు చెలరేగి కాలిబూడదయ్యాయి. రహదారి వెంటా వెళ్లుతున్న వాహనదారులు గమనించి మాజీ కౌన్సిలర్ దౌలుకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లిన ఆయన స్థానికులతో కలిసి నీటితో మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేస్తూ ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పేయడంతో ఎలాంటి ఆస్థినష్టం వాటిలలేదని పేర్కొన్నారు.




## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

### నేటి నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

హైదరాబాద్, మార్చి31(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్‌చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.



మోటార్‌కు మరమ్మత్తులు చేస్తున్న జలమండలి ఇంజనీరింగ్ సిబ్బంది

## మొరాయించిన పంపులు.. 5 గంటల్లో సరఫరా పునరుద్ధరణ..!!

### రంజన్ దృష్ట్యా పూర్తి మరమ్మతులు పూర్తి..

### అధికారులను అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి

ఖైరతాబాద్, మార్చి 31(ప్రభాత ఉదయం) జలమండలి ఓ అండ్ డివిజన్ నంబర్- 8, పరిధిలోని అలియాబాద్ సెక్షన్ లో సోమవారం ఉదయం 5.30 గంటలకు అలియాబాద్ రిజర్వాయర్ పరిసరాలలో విద్యుత్ కేబుల్ సమస్య ఏర్పడిందని, దీని వల్ల షార్ట్ సర్క్యూట్ కారణంగా 100 హెచ్‌పీ పంపులు ఆగిపోయాయని.. దీంతో డివిజన్-1, డివిజన్-8 పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరా కు ఆటంకం ఏర్పడింది. దీంతో అధికారులు ఎండీ అశోక్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.. వెంటనే రంజాన్ పండుగ దృష్ట్యా వెంటనే మరమ్మతులు చేసి సరఫరా పునరుద్ధరణ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. దీంతో వీటిని ఓ అండ్ ఎం, ఎలక్ట్రికల్ వింగ్ అధికారులు సమన్వయంతో కార్మికుల సాయంతో జలమండలి అధికారులు, సిబ్బంది స్థాయిలో 11.00 గంటలకు పూర్తి చేశారు. నీటి సరపరా పునరుద్ధరించారు. ప్రభావిత ప్రాంతాలలో మిస్రిగంజ్ సెక్షన్ ప్రాంతాలు షక్కర్‌గంజ్, రూప్‌లాల్ బజార్, ఫరీదియా మసీదు, షాలిబండ మెయిన్ రోడ్, లసల్‌దర్వాజా మూడ్, గాజీ బండ్, హమల్‌వాడి, కాజీపుర ప్రాంతాల్లో దాదాపు 650 కనెక్షన్లకు నీటి సరఫరాను పునరుద్ధరించారు. మరమ్మతులు రికార్డు స్థాయిలో 5 గంటల వ్యవధిలోనే పూర్తి చేసి, సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాగే కష్టపడి పనిచేయాలని సూచించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608